| | |
|---|---|
| /లళడ/ | కలగి(2:829) |
| | కళిక(4:1544) |
| | కడిమి(5:2202) |
| /రఱ/ | మెరయు(1:128) |
| | మొఱయు(6:490)(=ధ్వనించు) |
| /ఱల/ | వేఱు(6:7946) |
| | వేలు(6:5875)(=సంఖ్యావాచకం) |
| /యవ/ | యక్షము(3:3656)(=పిశాచం) |
| | వక్షము(4:341) |
| /వబ/ | వంటి(1:1210) |
| | బంటి(5:4671) |
| /వప/ | వని(2:5417)(=అడవి) |
| | పని(1:36) |

## 1.7.2 స్వరాలు

| | |
|---|---|
| /అఆ/ | అనక(1:3551) |
| | ఆనక(1:5743) |
| /అఇ/ | అది(1:373) |
| | ఇది(1:2475) |
| /అఉ/ | అన్న(4:1281) |
| | ఉన్న(5:3637) |
| /అఎ/ | అక్కడ(2:8637) |
| | ఎక్కడ(3:963) |
| /అఒ/ | అప్పు(2:2087) |
| | ఒప్పు(2:1586) |
| /ఇఈ/ | ఇసుము(4:3281) |
| | ఈసు(5:1466)(=అసహనం) |
| /అఇఎ/ | అంత(1:1313) |
| | ఇంత(3:4657) |
| | ఎంత(3:4831) |
| /ఇఉ/ | ఇల్లు(1:3106) |
| | ఉల్లము(1:3920) |
| /ఇఎ/ | ఇటుల(3:3057) |

| | |
|---|---|
| | ఎటులు(3:4349) |
| /ఇఒ/ | ఇండు(6:1448) |
| | ఒండు(1:3952) |
| /ఉఊ/ | ఉరు(1:1653) |
| | ఊరు(2:251) |
| /ఉఎ/ | ఉరక(1:4669) |
| | ఎఱుక(6:11068తర్వాతివచనంలో) |
| /ఎఏ/ | ఎలుగు(4:3901)=(పిలుపు) |
| | ఏనుగు(3:6310) |
| /ఎఒ/ | ఎండ(2:6409)(=సూర్యప్రకాశం) |
| | ఒండు(1:3952) |
| /ఆఎ/ | ఆలమ్ము(6:6986) |
| | ఎలమి(2:10375) |
| /ఆఈఏఓ/ | ఆను(2:1840)(=అనుభవించు,ఆస్వాదించు) |
| | ఈను(3:4428) |
| | ఏను(2:8075) |
| | ఓరుపు(5:2607) |
| /ఆఊ/ | ఆరు(5:904) |
| | ఊరు(2:251) |
| /ఈఊ/ | ఈడు(3:4048)(=సామ్యం) |
| | ఊడ(3:1109)(=వృక్షం పైభాగంనుండివేలాడే వేరు) |
| /ఊఓ/ | ఊడ(3:1109)(=వృక్షం పైభాగంనుండివేలాడే వేరు) |
| | ఓడ(1:2131) |
| /ఏఓ/ | ఏడు(3:5505) |
| | ఓడు(6:948) |
| /ఏఊ/ | ఏఱు(6:8282) |
| | ఊరు(2:251) |

# 1.8 సవర్ణవ్యాప్తి

/న/ /హ/ వర్ణాలకు నేటి ఉచ్చారణ ఆధారంగా సవర్ణవ్యాప్తిని కింద నిరూపించడం జరిగింది. ( ) ల మధ్య చూపినవి సవర్ణాలు. / /లమధ్య చూపినవి వర్ణాలు.

## 1.8.1 నవర్ణం

నవర్ణానికి నేటి ఉచ్చారణ ఆధారంగా మూడు సవర్ణాలు ఉన్నాయి. అవి; దంత్య నాదాను నాసికం, తాలవ్య నాదానునాసికం, దంతమూలీయ నాదానునాసికం.

/న̄/

(న̄) దంత్యనాదానునాసికం.
ఇది దంతనాదానుస్పర్శాలకు ముందు వస్తుంది.

(కొన్త) /కొన్త/ 1:52 (కొంత)

(కన్థరుడు) /కన్థరుడు/ 1:2957 (కంథరుడు)

(అరవిన్దపాణి) /అరవిన్దపాణి/ 1:77 (అరవిందపాణి)

(కిష్కిన్ధ) /కిష్కిన్ధ/ 1:424 (కిష్కింధ)

(ఞ ) తాలవ్యనాదానునాసికం.
ఇది తాలవ్య స్పృష్టోష్మాలకుముందు జకారంమీద వస్తుంది.

(అఞ్చిత) /అన్చిత/ 1:1259 (అంచిత)

(జ్ఞానిధులు) /జ్ఞాననిధులు/ 1:2117 (జ్ఞాననిధులు)

(న̄) దంతమూలీయ నాదానునాసికం
పై రెండు సందర్భాలలో తప్ప మిగిలిన అన్ని చోట్లా వస్తుంది.

(ఆననము) /ఆననము/ 1:225 (ఆననము)

(మున్ను) /మున్ను/ 1:2916 (మున్ను)

(చిన్కు) /చిన్కు/ 3:1334 (చిన్కు)

## 1.8.2 హవర్ణం

హవర్ణానికి నేటి ఉచ్చారణ ఆధారంగా మూడు సవర్ణాలున్నాయి. అవి;
(అ) జిహ్వామూల హనుమూలీయ శ్వాసోష్మం (X) (జిహ్వామూలీయం).

(ఆ) ఉభయోష్ఠ్యశ్వాసోష్మం( ) (ఉపధ్మానీయం)
(ఇ) సాప్తపథీయ నాదోష్మం( )

/హ/

(X) హ్
జిహ్వామూల హనుమూలీయ శ్వాసోష్మం(జిహ్వామూలీయం)
ఇది /కఖ/లముందు సంస్కృతశబ్దాలలో మాత్రమే వస్తుంది.

(శిరహ్కంకాళము) /శిరహ్కంకాళము/ 1:2393 (శిరఃకంకాళము)
(దుహ్ఖసాగరము) /దుహ్ఖసాగరము/ 1:3197 (దుఃఖసాగరము)

(ɸ) ఫ్
ఉభయోష్ఠ్యశ్వాసోష్మం(ఉపధ్మానీయం)
ఇది /పఫ/లముందు సంస్కృతశబ్దాలలో మాత్రమే వస్తుంది.

(అంతఫ్పురము) /అంతహ్పురము/ 1:1310 (అంతఃపురము)
(తపఫ్ ఫలము) /తపహ్ఫలము/ 6:11782 (తపఃఫలము)

(ɦ) హ్
సాప్తపథీయ నాదోష్మం
పై రెండు సందర్భాలలో తప్ప మిగిలినఅన్నిచోట్ల వస్తుంది.

(జిహ్వ) /జిహ్వ/ 1:20 (జిహ్వ)
(బ్రహ్మ) /బ్రహ్మ/ 1:1000 (బ్రహ్మ)

# 1.9 వర్ణవ్యాప్తి (distribution of phonemes)

## 1.9.1 హల్వర్ణవ్యాప్తి

శ్రీరామాయణం కావ్యభాషలో పదాది, పదమధ్య (అచ్చుల మధ్య), పదాంత దేశ్య హల్వర్ణాల వ్యాప్తి కింద నిరూపించ బడింది.

### 1.9.1.1 పదాది

ఙ,ళ అనే హల్లులు తప్ప తక్కిన హల్లులన్నీ పదాదిన వచ్చిన రూపాలు శ్రీరామాయణంలో ఉన్నాయి.

| | |
|---|---|
| /క/ | కల(1:137) |
| /గ/ | గండ(1:181) |
| /చ/ | చనువు(1:54) |
| /జ/ | జడలు(3:1497) |
| /ట/ | టంక(1:1465)(=ద్రవ్యం) |
| /డ/ | డక్క(3:2724)(=వాద్యవిశేషం) |
| /త/ | తక్కువ(3-5991) |
| /ద/ | దక్కు(4:3029) |
| /న/ | నడుము(6:9311) |
| /ప/ | పని(1:36) |
| /బ/ | బలిమి(1:380) |
| /మ/ | మగఁడు(5:2720) |
| /య/ | యతి(1:39)=(మునిశ్రేష్ఠుడు) |
| /ర/ | రాయి(2:8668) |
| /ల/ | లంక(1:460) |
| /వ/ | వనము(2:5207) |
| /శ/ | శయ్య(1:2075) |
| /స/ | సగము(5:1718) |
| /హ/ | హొయలు(1:1096) |

### 1.9.1.2 పదమధ్యంలో (అచ్చులమధ్య)

దేశ్య వర్ణమాలలోని హల్లులన్నీ పద మధ్యంలో (అచ్చులమధ్య) వస్తాయి.

| | |
|---|---|
| /క/ | ఆకులు(2:8191) |
| /గ/ | పొగడ(1:195) |
| /చ/ | నిలిచి(2:8200) |
| /జ/ | నిజము(1:231) |

| | |
|---|---|
| /ట/ | కూటము(2:491) |
| /డ/ | వేడుక(1:137) |
| /ణ/ | అణఁకువ(2:7621) |
| /త/ | చేతులు(3:6005) |
| /ద/ | ఎదురు(4:3048) |
| /న/ | పూనిక(1:24) |
| /ప/ | అపుడు(1:101) |
| /బ/ | అబల(1:1681) |
| /మ/ | మామామ(2:1881) |
| /య/ | కూయిడు(6:5536) |
| /ర/ | సారాయి(6:5500) |
| /ఱ/ | వెఱచి(2:3814) |
| /ల/ | ఎలమి(1:4146) |
| /వ/ | పోవుదు(5:3816) |
| /స/ | కొసరు(1:71) |

## 1.9.1.3 పదాంతం

పదాంత ప్రత్యయగత న,ల,రల మీది హ్రస్వ ఉకారం వికల్పంగా లోపించటంవల్ల న,ల,రలు పదాంతంలో వస్తాయి. శ్రీరామాయణంలో 'ర్' తో అంతమయ్యే పదాలు లేవు.

'న్' పదాంతంలోవచ్చే పదాలు

కోఅలన్(3:2641)
చేరికన్(4:10)
నాలుకన్(3:2625)
పాటలన్(3:737)

'ల్' పదాంతంలోవచ్చే పదాలు

అల్లికల్(1:86)
కోరికల్(4:570)
తరుల్(4:41)
సాలముల్(4:113)

## 1.9.1.4 పదమధ్య ద్విత్వహల్లులు

శ్రీరామాయణం కావ్యభాషలో పద మధ్యంలో మహాప్రాణాలుతప్ప అన్ని హల్లులు ద్విత్వంగా వస్తాయి.

ఒక్క(1:270)
డిగ్గి(1:470)
ఇచ్చుట(1:531)
గుజ్జు(1:2797)
పొట్టు(1:2901)
బిడ్డ(1:2901)
రెణ్ణెల్లు(5:2935)
అత్త(2:10601)
పెద్ద(1:4387)
పిన్న(1:4392)
కొప్పు(1:5318)
బెబ్బులి(4:2645)
అమ్మ(1:3561)
కయ్యము(2:10369)
కొఱ్ఱు(6:544)(=మేకు)
కల్ల(2:47)
నవ్వు(1:926)
లెస్స(1:1770)(=క్షేమం)

## 1.9.1.5 పదాది సంయుక్త హల్లులు

వర్ణవ్యత్యయం జరిగిన రూపాలలో రేఫ రెండవ హల్లుగా క, గ, త, ద, ప, బ, మ, వ, సలు తెలుగులో పదాది సంయుక్తతను పొందుతాయి (సుబ్రహ్మణ్యం, 1974:21). శ్రీరామాయణంలో ఇటువంటి ప్రయోగాలున్నాయి. 'స'తో రేఫ పదాది సంయుక్తత పొందిన తెలుగు రూపాలు శ్రీరామాయణంలో లేవు.

/క/ క్రంత(1:5372)
/గ/ గ్రద్ద(6:430)

| | |
|---|---|
| /త/ | త్రవ్వ(3:237) |
| /ద/ | ద్రొబ్బ(5:3497) |
| /ప/ | ప్రొద్దు(5:4096) |
| /బ/ | బ్రదుకు(5:5932) |
| /మ/ | మ్రోత(1:2263) |
| /వ/ | వ్రాఁత(2:3132) |
| /స/ | - |

## 1.9.1.6 పదమధ్య సంయుక్త హల్లులు

శ్రీరామాయణంలోని దేశ్య భాషాపదాలలో కింది విధంగా రెండేసి, మూడేసి హల్లుల సంయుక్తత కనిపిస్తుంది.

### 1.9.1.6.1 రెండు హల్లుల సంయుక్తత

స్పర్శం+స్పర్శం/స్పృష్టోష్మం

డ+క: చూడ్క(2:5495)

డ+గ: దొడ్గి(6:7058)

డ+చ: మోడ్చి(6:7131)

డ+ప: చాడ్పు(6:8995)

స్పర్శం+పార్శ్వికం/కంపితం

ట+ల: అట్లు(1:76)

డ+ల: ఎడ్లు(2:7691)

ట+ర: నిట్రు(6:938)(=ఉపవాసం)

అనునాసికం+స్పర్శం/స్పృష్టోష్మం

| | |
|---|---|
| /బొజ్క/ | (బొంక)1:2010 |
| /లుజ్గ/ | (లుంగ)2:5628 |

| | |
|---|---|
| /వెణ్ట/ | (వెంట)2:5792 |
| /ఎణ్డ/ | (ఎండ)2:6409 |
| /కాన్క/ | (కాన్క)2:6710 |
| /కన్గొను/ | (కన్గొను)2:9392 |
| /చెల్లిన్చె/ | (చెల్లించె)1:2621 |
| /గన్జాయ/ | (గంజాయ)6:546 |
| /కొన్త/ | (కొంత)1:52 |
| /విన్దు/ | (విందు)1:76 |
| /ములుకమ్ప/ | (ములుకంప)2:337 |
| /గాలమ్బు/ | (గాలంబు)2:3690 |

పార్శ్వికం+స్పర్శం/స్పృష్టోష్మం

ల+క: అల్క(3:4392)

ల+గ: నీల్గు(6:1025)

ల+చ: కొల్చి(3:5604)

ల+జ: పాల్జడి(2:10640)

ల+ప: పాదుకొల్ప(5:876)

ల+బ: కాల్బలము(3:2019)

పార్శ్వికం+అనునాసికం

ల+మ: చెల్మి(1:404)

పార్శ్వికం+అంతస్థం

ల+వ: వల్వలు(1:1178)

కంపితం+స్పర్శం

ర+క: పేర్కొని(1:143)

ర+గ:లు కలిసిన దేశ్య సంయుక్త రూపం శ్రీరామాయణంలో లేదు.

కానీ, భార్గవుండు(1:662), సర్గము(1:772)వంటి రూపాలలో 'ర+గ'వర్ణాల సంయుక్తత కనిపిస్తుంది.

ర+త: నేర్తు(1:1222)

ర+ప: కూర్ప(1:1321)

కంపితం+స్ప్రష్టోష్మం

ర+చ: చేర్చు(1:60)

కంపితం+అనునాసికం

ర+మ: పేర్మి(1:492)

కంపితం+అంతస్థం

ర+ల: పొర్లి(1:4675)

ర+వ: ఓర్వలేక(1:4865)

కంపితం+ఊష్మం

కంపితం+ఊష్మవర్ణాలలోని దేశ్య హల్వర్ణమైన'స' కలిసిన సంయుక్త వర్ణం శ్రీరామాయణంలో లేదు.

ఊష్మం+స్పర్శం

స+త మస్తు(2:4899)(=మత్తు)

అంతస్థం+అంతస్థం

'వ+య'లు కలిసి ఏర్పడిన దేశ్యరూపాలు లేవు. కానీ, శ్రీరామాయణంలో 'వ+య'ల సంయుక్తత దివ్యమూర్తి(1:100), చాపల్య దూరుండు(1:199),నవ్య(1:4949)వంటి రూపాలలో కనిపిస్తుంది.

### 1.9.1.6.2 మూడు హల్లుల సంయుక్తత

మూడు హల్లులు కలిసిన దేశ్య సంయుక్త వర్ణాలలో మొదటి హల్లు అనునాసికమై ఉంటుంది. పదమధ్యంలోనే ఇటువంటి సంయుక్తత శ్రీరామాయణంలో కనిపిస్తుంది.

అనునాసికం+స్పర్శం+పార్శ్వికం/కంపితం

ణ+డ+ర( ండ్ర) కోడండ్ర(1:2856)

ణ+డ+ల( ండ్లు)పండ్లు(1:2271)

## 1.9.2 అజ్వర్ణవ్యాప్తి

శ్రీరామాయణంలోని దేశ్య భాషావిభాగంలో అచ్చులు అన్నీ పదాదిన, పదంలోని మొదటి హల్లుమీద వస్తాయి. పదమధ్యంలో, పదాంతంలో దీర్ఘాచ్చులు రావు. కానీ, కొన్ని రూపాల చివర దీర్ఘాజంత ప్రత్యయాలు చేరతాయి.

రామా! (2:1981)
కటకటా! (2:3960)
వినుమా! (1:1147)
సుమ్మీ! (2:4036)
మానినీ! (3:3775)
చూచితే! (2:5629)
వత్తురే! (1:5196)
యాత్రలో! (1:1460)

## 1.9.3 పదాది, పదమధ్య, పదాంత అజ్వర్ణవ్యాప్తి నిరూపణ

| స్వరం | పదాది | పద మధ్యం | పదాంతం |
|---|---|---|---|
| అ | అది(1:216) | అలరు(2:8996) | అడర(6:190) |
| ఆ | ఆలు(2:8191) | గారాబు(2:1505) | - |
| ఇ | ఇసుము(4:3281) | వేడిన(2:1523) | అది(1:216) |
| ఈ | ఈసు(5:1466) | కన్నీరు(2:3748) | - |

| | | | |
|---|---|---|---|
| ఉ | ఉల్లము(1:3920) | ఇటుల(3:3057) | ఆలు(2:8191) |
| ఊ | ఊరు(2:251) | నిట్టూర్పు(2:3752) | - |
| ఎ | ఎలుగు(4:3901) | ఒక్కెడ(2:5448) | అదె(2:5633) |
| ఏ | ఏనుగు(3:6310) | నేఁజేసి(5:995) | - |
| ఒ | ఒక(1:81) | కనుఁగొని(4:1512) | ఏఁగెనొ(3:5157) |
| ఓ | ఓరుపు(5:2607) | సోఁకోర్చి(4:3782) | ఏమో(4:5749) |

# 1.10 వర్ణాంతరత (phonemic variation)

"సాధారణంగా ఒక భాషని వ్యవహరించేవారు ఆ భాషలోని వర్ణానుసారంగా ధ్వని భేదాలని విభజించి మనస్సులో గ్రహిస్తూ ఉంటారు. అంటే రెండు ధ్వనులమధ్య భేదకత్వం ఉంటే వాటి భేదాన్ని ప్రయత్న రహితంగానే గుర్తించగలుగుతారు" (సుబ్రహ్మణ్యం, 1997:49). ఇలా ప్రయత్న రహితంగా వేరు వేరు ధ్వనులుగా గుర్తించబడిన వర్ణాలు అర్థభేదం లేకుండానే తెలుగులో కొన్ని పదాల్లో రావటం కనిపిస్తోంది. దీన్నే వర్ణాంతరత (phonemic variation) అంటారు. ఈ రూప భేదాలు;

i) అచ్చుల హ్రస్వ, దీర్ఘ అంతరతవలనగానీ,

ii) హల్లుల ద్విత్వ, అద్విరుక్త అంతరతవలనగానీ,

iii) సమీపోచ్చారణగల స్వర, వ్యంజన భేదాలవలనగానీ,

iv) కొన్ని వర్ణాలు అదనంగా వచ్చి చేరటంవలన గానీ,

v) కొన్ని వర్ణాలు లోపించటంవలన గానీ ఏర్పడతాయి.

## 1.10.1 హ్రస్వ-దీర్ఘ అంతరత

| | | |
|---|---|---|
| అ-/ఆ- | అవల(1:5352) | ఆవల(1:1149) |
| -అ-/-ఆ- | బంగరు(2:12) | బంగారు(1:3005) |
| ఇ-/ఈ- | ఇతఁడు(1:3821) | ఈతఁడు(1:5683) |
| ఉ-/ఊ- | పువు(2:7720) | పూవు(1:2734) |
| -ఉ-/-ఊ- | చేకుర(2:2580) | చేకూర(4:418) |
| ఎ-/ఏ- | చెయి(1:4300) | చేయి(2:3535) |
| -ఎ/-ఏ | తీరునె(6:1100 ) | తీరునే(1:2947) |
| -ఒ/-ఓ | ఏఁగెనొ?(3:5157) | ఏఁగెనో?(4:615) |

### 1.10.1.2 అచ్చుల గుణంలో అంతరత (variation of vowel quality)

| | | |
|---|---|---|
| అ-/ఇ- | కోరిక(1:3240) | కోరికి(5:393) |
| -అ-/-ఇ- | నిలచి(1:1859) | నిలిచి(1:3357) |
| -అ-/-ఉ- | చనవు(1:177) | చనువు(1:54) |
| | నడచు(1:3497) | నడుచు(1:1778) |
| -అ/-ఎ | ఒరిమ(1:1742) | ఒరిమె(6:1502) |
| -అ-/-ఎ- | సంపంగి(1:5279) | సంపెంగి(2:8446) |
| -ఇ-/-ఉ- | నిగిడి(1:4116) | నిగుడి(6:7457) |
| ఉ-/ఒ- | నుడువు(1:5695) | నొడువు(2:634) |

### 1.10.1.3 హల్లుల వర్ణాంతరత (variation of consonants)

| | | |
|---|---|---|
| -గ-/-క- | మొగము(1:3782) | మొకము(5:4696) |
| -గ-/-వ- | అగు(2:8431) | అవు(1:1813) |
| | తగిలి(2:1183) | తవిలి(1:2612) |
| | నలుగురు(6:4905) | నలువురు (1:1725) |
| | ప్రేగులు (5:295) | ప్రేవులు (5:282) |
| డ-/ద- | డప్పి(1:2573) | దప్పి(2:6198) |
| | డిగి(1:3607) | దిగి(1:4000) |
| -మ-/-వ- | నిమురు(6:4115) | నివురు(1:1166) |
| ప-/వ- | పెట్టి(2:6350) | వెట్టి(1:3558) |
| | పోసి(2:840) | వోసి(1:5450) |
| -ర-/-ల- | బరువు(1:2749) | బలువు(3:6142) |
| -న-/-ల- | మునుఁగు(2:6305) | ములుఁగు(5:430) |
| ం/ఁ | ఇంక(1:521) | ఇఁక(1:3513) |
| | ఈతండు(1:3805) | ఈతఁడు(1:5683) |
| | ఎఱింగి(6:1184) | ఎఱిఁగి(6:1181) |
| | ఎవ్వండు(1:229) | ఎవ్వఁడు(3:1622) |
| | ఎసంగు(3:2956) | ఎసఁగు(1:236) |
| | ఒకండు(1:809) | ఒకఁడు(1:810) |
| | కనుంగొని(2:2887) | కనుఁగొని(1:2332) |
| | చెలంగి(3:1988) | చెలఁగి(3:4150) |